మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 3 మార్చి 2025 | పేజీలు 8

- నమ్మి పార్లమెంటుకు పంపిస్తే పాలమూరును ఎడారిగా చేసిన కేసీఆర్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిది.. కేసీఆర్ ది చీకటి స్నేహం
- పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వలేకపోతున్న కేసీఆర్
- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్ రెడ్డికి మహిళలు బుద్ధి చెప్పాలి
- వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి






# పాలమూరు ద్రోహి మాజీ సీఎం కేసీఆర్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఆదివారం వనపర్తి నియోజకవర్గంలో దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు మొదటగా కోటి రూపాయలతో వనపర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు అనంతరం వనపర్తిలో ఏర్పాటు చేసే 500 పడకలు పెబ్బేరులో 30 పడకల ఆస్పత్రులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి బా ల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆరు నుండి పదవ తరగతి వరకు. మరియు ఇంటర్మీడియట్‌లో తనతో పాటు చదువు కున్న స్నేహితులతో కలిసి కాసేపు ముచ్చటించారు పాలిటెక్నిక్ కళాశాలలో



ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వనపర్తితో తనకు విడదీయరాని అనుబంధం ఉందనీ వనపర్తి నాకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందనీ సీఎం అన్నారు. వనపర్తిలో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయని పేర్కొన్నారు. వనపర్తిలో తాను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడ్డానని 25 లక్షల 50 వేల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలనీ ప్రతిపక్షాలకు సవాలు విసిరారు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయనీ విమర్శించారు.

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నమన్నారు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని పేర్కొన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారు. దాని కోసం 4500 కోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. వనపర్తి






సాక్షిగా ఈ రోజు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయనీ సీఎం వండిపడ్డారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చేశాం ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించాం ప్రభుత్వ పాఠశాలను నిర్వహించే బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు మహిళలకు ఇచ్చాం... రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతో ఇస్తున్నాం..

- 10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చాం

మిగతా 2లో

# నియోజకవర్గంలో అంతర్గత రోడ్లకు మహర్దశ

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామాలలో, పట్టణాలలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్టడం కడుతున్నదని కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లింగాల లోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం సర్వతో ముఖాభివృద్ధి చెందుతూ పల్లెలు ప్రగతి పతంలో సాగుతున్నాయని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక

మిగతా 2లో

# ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి

**- కలెక్టర్ సిక్త పట్నాయక్**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భయాందోళనలను దూరం చేసుకుని ఒత్తిడిని అదిగమనిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ శ్రద్ధ, ఏకాగ్రతను కలిగి పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. 22 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యార్థుల కోసం టెస్టును నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో ఇప్పటికే సిలబస్ పూర్తి కావడంతో రివిజన్ పై దృష్టి సారించాలని, గ్రాండ్ టెస్ట్ లపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఇలాంటి పోటీ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులు తమ స్థాయిని గుర్తించి, వార్షిక పరీక్షలకు మరింత సిద్ధం కావడానికి దోహదం చేస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, మిత ఆహారాన్ని తీసుకోవాలని, యోగ, వ్యాయామం,




మిగతా 2లో

## నియోజకవర్గంలో అంతర్గత రోడ్లకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారని విమర్శించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందించడానికి అచ్చంపేట నియోజకవర్గంలో 173 కోట్ల నిధులతో బీటీ రోడ్ల ను ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 58 కోట్ల నిధులతో మారుమూల గ్రామాలు, తండాలలో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో బాగా పంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నదని ప్రభుత్వ పథకాల వల్ల పల్లెలు ప్రగతి పథంలో సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ , పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, నాయకులు జనార్ధన్, రాజు నాయక్, బాలరాజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు ప్రభుత్వ, మరో ముగ్గురు ప్రైవేటు విభాగాల్లోని విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

***రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలి : ఎమ్మెల్యే చిట్టెం ఫర్ణికరెడ్డి***

పదవతరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలవాలని ఎమ్మెల్యేచిట్టెం ఫర్ణికరెడ్డి కోరారు. పూసల్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలో జిల్లాలోనూ విద్యారంగంలో బాలికలదే పై చేయిగా ఉందని అన్నారు. టెన్త్ పరీక్షలతోపాటు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించే విధంగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు సైతం బాలిక విద్యను ప్రోత్సహించాలని, అన్ని విషయాల్లోనూ అమ్మాయిలకు తోడ్పాటున అందించాలని కోరారు. ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా టాపర్లకు బహుమతులు అందించారు.

***మానవతా విలువలు కలిగి ఉండాలి***

***విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి***

చదువుతో పాటు విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు నిర్వహించిన ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు సాంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, గౌరవం కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్, టీవీలకు బానిసలు కాకుండా పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. ప్రతి వ్యక్తి ఓ మంచి గురువును కలిగి ఉండడం అన్నిటికంటే గొప్పనైన వరం అన్నారు. పరీక్షల సమయంలో మంచి ఆహారం, చక్కటి నిద్ర ఉండాలని, నిర్లక్ష్యం లేకుండా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. అంతకుముందు టెన్త్ విద్యార్థులకు వార్షిక పరీక్షలలో వ్యవహరించే విధానాలపై సూచనలు చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన బుక్ లెట్ విధానం, ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించారు. విషయాల వారీగా సీనియర్ సబ్జెక్ట్ టీచర్లు మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, నిర్వాహకులు షేర్ పారిజాత, కృష్ణారెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జున్ రెడ్డి, ఏపీవో సురేష్, ఎంఈఓ బాలకిష్టప్ప, డీఎస్ఓ భాను ప్రకాష్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, రఘురామేశ్వర్, రాజేష్ కుమార్, కేశవ్, కనకప్ప, సాక రవి, కృష్ణ, గోపాల్, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన మహిళా మండల సభ్యులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలంలోని అన్ని గ్రామాల నుండి మహిళా మండల సభ్యులు పెద్ద ఎత్తున వనపర్తి లో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డే కృష్ణ, జగదీష్, మహదేవ్ గౌడ్, సాయిబాబా, రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి





**మక్తల్ మేజర్ న్యూస్ :** పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. పట్టణ కేంద్రంలో జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మూడవ జిల్లా కౌన్సిల్లో నూతన నారాయణపేట జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు టి శ్రీశైలం, రాష్ట్ర కార్యదర్శి జే.రామస్వామి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్యచంద్ర, అధ్యక్షురాలుగా హైమావతి, ఉపాధ్యక్షులుగా చెన్నయ్య, స్పందన, కార్యదర్శులుగా శ్రీవిద్య, మౌనిక, వై చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా పరంధాములు, వెంకట్రాములు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా అమ్మన్న ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీశైలం, జే.రామస్వామి మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్న డీఎలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, నూతన పిఆర్సి ని ప్రకటించాలని, విద్యా రంగానికి బడ్జెట్లో సరిపోయే విధంగా నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యలో మతోన్మాద పోకడలు పెరుగుతున్నాయని, నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మహిళలకు, దళిత బి.సి లకు, పేదలకు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని, ఇలాంటి విధానాలను ఉపాధ్యాయులు ఐక్యంగా ఎదుర్కొనాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అందుకు వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. డి.టి.ఎఫ్ కు స్పష్టమైన సామాజిక, రాజకీయ లక్ష్యాలు ఉన్నాయని, కామన్ స్కూల్ విద్యా విధానం, శాస్త్రీయ విద్యావిధానం, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ లక్ష్యం కాగా, ప్రజల యొక్క ప్రజాస్వామిక ఆకాంక్షలు నెరవేరడం కోసం,ముఖ్యంగా అందరికీ ఉచిత నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించడం కోసం డి టి ఎఫ్ ఉద్యమిస్తుందని,వారు తెలిపారు. కొత్తగాఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఇతర సంఘాలతో పోల్చుకుంటే డి టి ఎఫ్ లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటుందని, అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సమస్యలపై, సంక్షోభాలపై డి.టి.ఎఫ్ తన ప్రాపంచిక దృక్పథంలో భాగంగా, స్పాంటేనియస్ గా స్పందిస్తుందని. ప్రజాస్వామిక విలువల కోసం నిలబడుతుందని, సంఘం యొక్క మూల సూత్రాలైనా వృత్తి నిబద్ధత. సామాజిక బాధ్యతలను పునాదిగా చేసుకుని ఉపాధ్యాయుల, విద్యార్థుల, సమస్యలపై పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, డి టి ఎఫ్ మండల బాధ్యురాలు పరంజ్యోతి, ఉపాధ్యాయులు కవిత, శిరీష, వై చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఈనెల 3వ తేదీ నుంచి హైదరాబాద్లోని భోయిగుడ కమాన్ లో ఉన్న హజ్రత్ ఖాజా సయ్యద్ సుల్తాన్ అలిషా బుఖరి చిస్తి, దర్గా 103వ ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా ఆస్థాన పీఠాపతి సయ్యద్ నిజాముద్దీన్ హోరుని కోరారు. ఈనెల 3న గంధం ఊరేగింపు జరుగుతుంది. 4న ఆధ్యాత్మిక దివ్యజ్ఞాన ఖవ్వాలి (గానం) ఉంటుంది. 5న దర్గా ఆవరణలో దివ్య ఖురాన్ పూర్తి పటణము తర్వాత ఖవ్వలి (గానం) అనంతరం ప్రసాదం పంపిణీ .ఈ ఉత్సవాలను మహబూబ్నగర్ జిల్లా ఆయా మండలాలకు చెందిన భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సభకు బయలుదేరిన జగత్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున వనపర్తి లో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జగత్‌పల్లి కాంగ్రెస్ నాయకులు గట్టు యాదవ్, బాలస్వామి నాయుడు, బీచుపల్లి సాగర్, పర్వతాలు యాదవ్, రాంచందర్ నాయుడు, వెంకటయ్య యాదవ్, లచ్చిరెడ్డి, ప్రింటింగ్ ప్రెస్ రాములు యాదవ్, కమ్మరి వేణు, నక్క కృష్ణయ్య, ఉప్పరి శీను, సాయి కుమార్, జీనురాల రాజు రెడ్డి, మేస్త్రి బాలకిష్టి, మాల దాసు,అశోక్, నర్సింహా, పరమేష్, మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ద్రోహి మాజీ సీఎం కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అన్నారు 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం..పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు.

- బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయిందన్నారు ఎస్ఎల్‌బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడంతో కుప్పకూలిపో యింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..? గుర్తు చేశారు. ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ చూడలేదా..? అని ప్రగతి భవన్‌కు జగన్‌ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..?. పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనే కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారిందనీ పేర్కొన్నారు పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు పాలమూరును పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడనీ మండిపడ్డారు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యేడాదికాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారనీ పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారనీ మండిపడ్డారు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారనీ మా పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా అని ప్రశ్నించారు పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అని సీఎం హెచ్చరించారు.కేసీఆర్ నువ్వు చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు అని తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి అని నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడనీ మెట్రో విస్తరణ అనుమతులు , మూసీ నది ప్రక్షాళనకు నిధులు , రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నా చరిత్ర మీది కాలాన్ని కిషన్ రెడ్డి నీ ప్రశ్నించారు.తెలంగాణ ఏదైనా వస్తే తన ఖాతాలో కిషన్ రెడ్డి వేసుకుంటున్నాడు..
- 12 యేళ్ల మోదీ 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి.. మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలి ప్రశ్నించారు తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు..కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారనీ ఎద్దేవా చేశారు సికింద్రాబాద్ లో వరదలు వచ్చి కొట్టుకుపోతే కేంద్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదనీ తెలిపారు. కిషన్ రెడ్డి కడుపు నిండా అసూయ, కుళ్ళు పెట్టుకుని కాళ్లలో కట్టెలు పెడుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి కడుపు నిండా కుళ్లు పెట్టుకున్నాడనీ రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారనీ అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదాం అని పిలుపునిచ్చారు తెలంగాణకు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడనీ.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడనీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. మంత్రులు జూపల్లి కృష్ణారావు. ఎంపీ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ప్లానింగ్ బోర్డు చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి. ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి రాజేష్ రెడ్డి వాకిటి శ్రీహరి ఎమ్మెల్సీ కూచకుల దామోదర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి. స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులున్నారు.

## అండర్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

### - పంచాయతీ కార్యదర్శి సభవత్ వెంకటేష్



**లింగాల,మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య పనులలో భాగంగా మురుగునీటి కాలువల నిర్మాణం కోసం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నిధులను మంజూరు చేసినట్లు అప్పాయి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులను శంకుస్థాపన ఆయన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఎండి గరీబ్ ఇంటి నుండి కొత్త గ్రామ పంచాయతీ బిల్డింగ్ వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే స్పెషల్ గ్రాండ్స్ కింద ఒక లక్ష 50 వెల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషి చేస్తుందని వారన్నారు. గ్రామంలో ఎక్కడైతే డ్రైనేజీలు లేవో అక్కడ కూడా రాబోయే రోజుల్లో నిర్మించే విధంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మొగిలి నిరంజన్, కృష్ణ, రమేష్, రామచందర్, సత్యం, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభించాలి

### - ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రములోని ముస్లిం ఆవాస ప్రాంతాల్లో ఉర్దూ మీడియం అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభించాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి అమలు చేయకుండా మోసం చేసిందని వివరించారు. తాము స్వయంగా భారత్ జోడో యాత్ర సందర్భంగా సంగారెడ్డిలో రాహుల్ గాంధీతో సమావేశం అయిన సందర్భంగా అప్పటి పేసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి విజ్ఞాపన పత్రము అందజే శామని తెలిపారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కనీసం అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ మీడియం అంగన్ వాడీ కేంద్రాలు ప్రారంభించాలని కోరారు.

## పట్టణ బీజేవైఎం నూతన అధ్యక్షునిగా జాజాపూర్ మణిశంకర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ , నగర అధ్యక్షుడు పోషల్ వినోద్ సమక్షాన నారాయణపేట పట్టణ భారతీయ జనతా యువ మోర్చా నూతన అధ్యక్షునిగా జాజాపూర్ మణిశంకర్ (చంటి) ను నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ యువ మోర్చా అధ్యక్షుడు మని శంకర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు దోహదపడతానని పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా యువమోర్చాను ముందుకు తీసుకెళ్తానని తెలియజేశారు

## ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కళ్యాణ్ నగర్ కాలనీకి చెందిన మల్లేపల్లి మంజుల అనే మహిళ గత కొన్ని రోజుల క్రితం చేతి ఎముక విరగడం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో ఆదివారం విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆమె నివాసానికి చేరుకొని ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన మిత్ర ఫౌండేషన్ ద్వారా తమ వంతుగా సాయం చేస్తూ ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బీసీ రాజకీయ సదస్సును విజయవంతం చేద్దాం

### - బీసీ జాక్ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ఈనెల 9వ తేదీన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగే బిసి రాజకీయ సదస్సును విజయవంతం చేద్దామని అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ అయిన తర్వాత జరుగుతున్న తొలి రాజకీయ సమావేశం కాబట్టి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీ సమాజం కదిలి వచ్చి తీన్మార్ మల్లన్నకు మద్దతుగా నిలవాలని బీసీ జాక్ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ అన్నారు. మహబూబ్నగర్ పట్టణంలోని టీఎన్జీఎస్ భవనంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,బీసీలకు రావాల్సిన వాటా కొరకు ఆత్మగౌరవ పోరాటానికి బీసీలందరు సిద్ధం కావాలని ఆయన పిలుపునిస్తూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో జరిగిన కులగణలలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపిస్తూ, తెలంగాణ వ్యాప్తంగా బీసీ భావజాల వ్యాప్తిని బలంగా తీసుకెళ్తున్న తీన్మార్ మల్లన్న ఎలాగైనా పార్టీ నుంచి బయటకు పంపాలని ఆలోచనలతో సస్పెన్షన్ వెయిట్ వేయడం కాంగ్రెస్ పార్టీ తన తాను తీసుకున్న గోవిలో తానే పడిందన్నారు.బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 2028లో బీసీ ఎమ్మెల్యేలు అవుతారని, మన ఓటు మనకే వేసుకుందాం అనే నినాదంతో ముందుకెళ్లి బీసీల రాజ్యాధికారాన్ని సాధించుకుందాం అన్నారు. తమ్మడ బోయిన అర్జున్ మాట్లాడుతూ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ కు గురైన బీసీల గొంతుక తీన్మార్ మల్లన్న మనమందరం కాపాడుకోవాలని, సమగ్ర కుల గణనలో బీసీ లకు జరిగిన తప్పిదాలను ఎత్తి చూపినందుకే కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసిందని ఇకనుంచి పూర్తిగా బీసీల పక్షాన పోరాడేందుకు తీన్మార్ మల్లన్న కు అవకాశం దొరికిందన్నారు. భవిష్యత్తులో అగ్రవర్ణాలకు పోటీగా తీన్మార్ మల్లన్న ఎదుగుతున్నాడని, వారి పదవులకు ఎక్కడ ఇబ్బందులు వచ్చి పోటీ అవుతాడని నెపంతో బయటకు పంపి ఈరోజు కాంగ్రెస్ పార్టీ బీసీల దృష్టిలో శత్రువుగా మారిందన్నారు. జీవో 29 మరియు ఈడబ్ల్యూఎస్ గురించి ప్రతి బీసీ బిడ్డ ఎంత అన్యాయానికి గురయ్యాడు అనే విషయాన్ని బీసీ సమాజానికి తెలియజేసిన గొప్ప శక్తి తీన్మార్ మల్లన్న అని అర్జున్ అన్నాడు. ఎల్లబోయిన ఓదెలు యాదయ్య మాట్లాడుతూ ,మార్చి 9 న జరగబోవు సభను విజయవంతం చేయాలని పార్టీలకతీతంగా బీసీలందరూ చైతన్యంతో ముందుకు వచ్చి తీన్మార్ మల్లన్నకు మద్దతు పలకలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు రవి ముదిరాజ్, బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు మైత్రి యాదయ్య, వివిధ కుల సంఘ ప్రతినిధులు మెట్టుకాడి ప్రభాకర్, మహేందర్, శేఖర చారి,శివన్న,అశ్విని సత్యం, ఇతర కుల సంఘ అధ్యక్షులు,బీసీ మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

### - ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి - తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి. వెంకటేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి. వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని రామిరెడ్డి పల్లెలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, ఫర్టిలైజర్ మందులపై ధరలను పెంచుతూ సామాన్య రైతులకు మోయలేని బారాన్ని వేశారని ఆందోళన చెందారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలను కల్పించాలని కోరారు. ఎండ తీవ్రత వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోహన్, రాజు, శంకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## మందుల ధరలు తగ్గించాలి

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మందుల ధరలను తగ్గించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మందుల ధరలను విపరీతంగా పెంచి కార్పొరేట్లకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. మందుల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా కార్పొరేట్ ఫార్మా కంపెనీలకు మేలు జరిగేలా ధరలు పెంచిందన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు శ్రమజీవుల వచ్చే రోగాలను కాపాడే మందుల ధరలను 100 శాతం పెంచుకునేలా కంపెనీలకు అనుమతించడం దుర్మార్గమన్నారు. మందుల ధరల పెరుగుదల వల్ల రోగాల బారిన పడిన ప్రజలు మందులు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మందులు ధరలు తగ్గించాలని ,కేంద్ర బడ్జెట్ను సవరించాలని, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.మెడికల్ రీప్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శోభన్ మాట్లాడుతూ మెడికల్ రిప్పుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తూనే ప్రజల హక్కుల కోసం, ఫార్మా మందుల ధరల తగ్గింపు కోసం తమ సంఘం పోరాటం చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో మందుల ధరలను నియంత్రించడం లేదని ,మందుల ధరలు పెంచడానికి కంపెనీలకు స్వేచ్ఛ నివ్వడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు.లేబర్ కోడ్లను ఉపసంహరించాలని, మందుల ధరలను తగ్గించాలని, నిత్యవసరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు భాను ,రాఘవేందర్, శ్రీకాంత్ ,అమరేందర్, నవీన్ ,ఇమ్రాన్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా దుద్దిళ్ల శ్రీ పాద రావు జయంతి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు అని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు ఆయన జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కీశే .స్వర్గీయ శ్రీ పాద రావు జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు%ొ% స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్‌గా రెండుసార్లు ఎన్నికై తదుపరి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ గా పని చేశారని,శాసన సభ నడిపించిన తీరు ఆదర్శ ప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
సోమవారం
3 మార్చి 2025

## పాత 69జీవో ప్రకారం పనులు చేపట్టాలని రైతులు ఆర్డీఓకు వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** 69 జీవో ద్వారా జరిగే పనులు ఉసిర్ల శివారు లో గల సన్నకారు రైతుల పొలాల మీదుగా కాలువ వెళుతున్నందున రైతులకు తీవ్ర నష్టం వాటిల్లి జీవనోపాదికి ఇబ్బంది కలుగు టుందని పాత 69 జీవో ప్రకారం కాలువపనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఉసిర్ల రైతులు సోమవారం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో గోవింద్ గేరిలక్ష్మి కాంత్ కాట్రే చింతలప్ప రామస్వామి ఎల్లాప్ప యాదవ్ చిన్నయ్య యాదవ్ కాట్రే నర్సింహులు సిద్దప్ప శంక్రమ్మ వామన్ గారి ప్రవీణ్ కుమార్ రాములు బాలప్ప బస్సప్ప గోపాల్ మల్లప్ప హన్మంతు కిష్టప్ప తమ్మప్ప కనకప్ప శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కళాశాల నారాయణపేటలో ఏర్పాటు చేయాలి

### - జల సాధన కొ కన్వీనర్ నర్సింహ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే వ్యవసాయ కళాశాలను నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. పేట జిల్లా విద్యారంగంలో పూర్తి గా వెనుకబడి పోయింది కావున జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, డీఎడ్, బిఎడ్ ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేసి బోధన సిబ్బంది నియమించాలని అన్నారు. నారాయణపేట జిల్లాలోని ప్రతి నియోజక వర్గ కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ పీజీ కళాశాల,వెటర్నరీ కళాశాల, ఐటీఐ కళాశాలను కూడా ఏర్పాటు చేసి విద్య రంగంలో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జల సాధన సమితి నాయకులు బాల కిష్టయ్య, రాఘవేంద్ర,తిరుపతి, తాయప్ప,రఘు పాల్గొన్నారు.

## నేడు రేపు పర్వతాపూర్ మైసమ్మ వార్షికోత్సవాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన ప్రఖ్యాతి గాంచిన శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి 16వ,వార్షికోత్సవ మహోత్సవములు ఘనంగా జరగనున్నాయి.నేడు గణపతిపూజ, ధ్వజాహరోణము, అష్టోత్తర కలిశాభిషేకం, 4వ,తేదీన సామూహిక కుంకుమార్చన, మహా మంగళహారతి కార్యక్రమాలు జరుగును. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,ఎంపీ డీకే అరుణలు హాజరుకానున్నారని,ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

## బిజెపి జిల్లా అధ్యక్షు నీ సన్మంచిన 1995-97 ఎస్ ఎస్ సి బ్యాచ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా బీజెపీ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సత్యాయదవ్‌ను 1995-96 పదవతరగతి బ్యాచ్ తోటి మిత్రులు ఆదివారం ఘనంగా శాలువా కప్పి ఆయనను సన్మంచించారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పోషాల్ వినోద్ ప్రభంజన్ మన్నె జమీర్ పాష సూర్యకాంత్ నామాజీ పరిగి శ్రీనివాస్ రెడ్డి హనుమంతరావు వినాయక చౌదరి పాల్గొనడం జరిగింది

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వార్షికోత్సవాలు మరియు వీడ్కోలు సమావేశం

### - విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

### - మండల కీర్తి ప్రతిష్టలు పెంచండి మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్



**ధరూర్ మేజర్‌న్యూస్:** గట్టు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన వార్షికోత్సవం మరియు వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ విజయకుమార్ ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఎంపీపీ విజయకుమార్ మాట్లాడుతూ నేను ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం చూస్తుంటే ఏదో ప్రవేటు కార్పోరేట్ కళాశాలలో పాల్గొన్న అనుభూతి కలిగే విధంగా ఈ యొక్క పాఠశాల ఆవరణం మీ యొక్క క్రమశిక్షణను బట్టి తెలుస్తుందన్నారు.గట్టు మండలంలోని విద్యాభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సహకరించాలని విద్యార్థులు కూడా తదునుగుణంగా విద్యను అభ్యసించి ఈ పాఠశాల తో పాటు మీ గ్రామాలు మీ తల్లిదండ్రులు ఈ గట్టు మండల కీర్తి ప్రతిష్టలు పతాక స్థాయికి తీసుకురావాలన్నారు. గత సంవత్సరంలో మాదిరి ఈ సంవత్సరం కూడా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్లో 100% రిజల్ట్ తో పాటు మంచి పర్సంటేజ్ మార్కులను సాధించాలని విద్యార్థులకు ఉపాధ్యాయుల సూచించారు పాఠశాల కావలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు. మీరు చేయవలసింది మంచిగా చదివి మంచి క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. చదువుతోపాటు మీరు గ్రామాలకు వెళ్లినప్పుడు మీ తల్లిదండ్రులకు మీ బంధుమిత్రులకు చదువు విలువ తెలియజేస్తూ చదువుతోపాటు పారిశుధ్యం పైన బాల కార్మిక వ్యవస్థ పైన మద్యపానం పైన మీ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి ఆ మన యొక్క కుటుంబాలను మార్చి మన సమాజాభివృద్ధికి సహకరించాలన్నారు. తదనంతరం మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను విద్యార్థులను సన్మానించి సీల్టుమెమోటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ గుంటి గోపీలత,రాయపురం మాజీ ఎంపీటీ సభ్యులు రంగస్వామి, సింగల్ విండో డైరెక్టర్ జి తిమ్మప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్వింటాలు మిర్చికి రూ.25 వేలు చెల్లించాలి

### - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చికి క్వింటాకు రూ.25 వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బా స్ డి మాండ్ చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన విస్తృత సమావేశంలో ఎండి అబ్బాస్ మాట్లాడుతూ జిల్లాలో వేల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారని తెలిపారు. గత రెండేండ్లుగా గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎకరాకు రూ.30వేల నుంచి రూ.50వేలకు కౌలుకు తీసుకొని దాదాపు రూ.2లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు, కానీ ఒక్కరిద్దరు రైతులకు మాత్రమే గరిష్టంగా 20 కింటాళ్ల మిర్చి వస్తుందని, 15 క్వింటాళ్లకు దిగుబడి దాటే పరిస్థితి లేదన్నారు. దిగుబడి తగ్గినా మద్దతు ధర వస్తుందనుకొని మిర్చిని మార్కెట్ కు తరలిస్తే మార్కెట్లో క్వింటాకు రూ.12వేల నుంచి రూ.13వేలకు మించి ధర పలకట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర చట్టం తేవాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రెట్లు అదనంగా మద్దతు ధర ఉండాలన్నార. రాష్ట్ర ప్రభుత్వ మిర్చి ధర విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. మార్క్ ఫెడ్, నాఫెడ్ ద్వారా క్వింటా! రూ.25వేలు ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం రైతులకు సంవత్సరం దాటిన ఇంకా అందరికీ అందలేదన్నారు, రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రుణమాఫీ అవుతుందని ఆశపడిన రైతులు ప్రైవేటు అప్పులు అధిక వడ్డీలకు తెచ్చి ఆందోళన చెందుతున్నారన్నారు, రాబోయే రోజుల్లో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు పేదల సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి, ఆంజనేయులు, ఆంజనేయులు, ఆర్ శ్రీనివాస్ బాలస్వామి, ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి, రామయ్య, ఈశ్వర్, శివ వర్మ, దశరథం, కిషోర్, నాగరాజు, నిర్మల, అశోక్, తారా సింగ్, తదితరులు ఉన్నారు.

## మిత్రుల కుటుంబాలను ఆదుకున్న మిత్రులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం కోటకొండ గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్న కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006 2007 సంవత్సర విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఒకరి కష్ట సుఖాలు మంచి చెడులు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారికి విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించుకున్నారు. అలాగే అనారోగ్య రీత్యా చనిపోయిన మిత్రులను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలను మేమున్నామంటూ భరోసా కల్పించుకుంటూ ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి మిత్రులు నలుగురు మిత్రులు అకాల మరణంతో మా అందరికీ దూరమయ్యారని బాధను పంచుకున్నారు. అందరం వారి కుటుంబాలకు మిత్రుడు రియాజ్ కూ గురు ఆడపిల్లల ఉండడంతో 50 వేల ఫిక్స్ డిపాజిట్ చేశారు. అలాగే అంగడెల్లి రాజు కుటుంబానికి కూడా 50,000 ఆర్థిక సాయంని అందించారు. అబంగాపూర్ దస్తప్ప కుటుంబానికి 15000. లతా కుటుంబానికి 15000 సాయాన్ని అందిస్తూ ఎల్లవేళల మీకు ఎలాంటి ఆపదనిచ్చిన మిత్రులకు మేమున్నామని భరోసాని కల్పించారు. భవిష్యత్తులో కూడా మన మిత్రులందరికీ ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరు కష్టసుఖాలు పంచుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగించుకుంటామని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వందమంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ హై స్కూల్ విద్యార్థులతో వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపు



**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రతిభ హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని కరస్పాండెంట్ హనుమంత రెడ్డి తెలిపారు. జాతీయ సైన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పాఠశాల ఆవరణంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య నాయకులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలు తిలకరించారు. ముందుగా సార్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతావని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సైన్స్ విభాగం ఉపాధ్యాయులను సన్మానించి ఉపాధ్యాయుల బృందం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులపై దాడులు నిలిపేయాలి

### - ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆదివాసులపై జరుగుతున్న మరణ హోమాన్ని, దాడులను నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. అటవీ ప్రాంతాల్లో వనరుల దోపిడీని నిలిపివేసి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టిఎస్టియూ కార్యాలయంలోజరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు నిలిపేయాలని, దండకారణ్యంలో పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నల్లమల్ల చెంచుల సంఘీభావ వేదికుఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ నాయకులు జక్కుల వెంకటయ్య అధ్యక్షత వహించారు. కన్వీనర్లుగా కె.వెంకటయ్య, శ్రీదేవి, గోపాల్, వామన్ కుమార్, సతీష్, బాలయ్య, ఉదయమిత్ర, మన్నెంకొండలను ఎన్నుకున్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు ఏంరాఘువాచారి, అంబయ్య, బుచ్చారెడ్డి పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ చాలా అవసరం : డాక్టర్ శ్రీనివాస్ చౌదరి



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోనీ యోగ సమితి కార్యాలయంలో విశ్వ మానవ సవస్త యోగ సమితి సౌజన్యంతో ఆదివారం ఉచిత హోమియోపతి వైద్య క్యాంపు డాక్టర్ శ్రీనివాస్ చౌదరి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ఉదయం నే నిత్యం యోగా చేయాలని ఆయన అన్నారు యోగా ఒక దినచర్య గా చేసుకోవాలని అన్నారు ఈ క్యాంపులో. 150 మంది పాల్గొన్నారు అని తెలిపారు వివిధ రకాల. దీరకాల వ్యాధులు బీపీ షుగర్ లాంటి వ్యాధులకు. చెకప్ చేసి . ఉచిత హోమియోపతి. మందులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి. విశ్వమానవత వ్యవస్థాపకుడు అల్లూరి శ్రీనివాస్ చౌదరి జిల్లా. యోగ సమితి యోగ గురువు సురేష్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్ డాక్టర్ విజయకుమార్ హైదరాబాద్. ప్రియాంక. తదితరులు పాల్గొన్నారు

## యుపిఎస్ వద్దని యుద్ధభేరి కార్యక్రమానికి భారీగా తరలిన సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు




**మహబూబ్నగర్ మేజర్న్యూస్:** ఆదివారం జిల్లా పరిషత్ గ్రౌండ్ మహబూబ్నగర్ నుండి ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చౌక్ లో జరుగుతున్నటువంటి యుపిఎస్ పై యుద్ధభేరి కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు బస్సులలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సనాతన బాలస్వామి, కేఎం చంద్రకాంత్ లు మాట్లాడుతూ జనవరి 24 న కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గెజిట్ ప్రకారం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అనేది 1 ఏప్రిల్ 2025 నుండీ అమలు చేయాలని గెజిట్ లో పేర్కొన్నారు. ప్రభుత్వాలు సిపిఎస్, యుపిఎస్ వంటి పెన్షన్ పథకాలతో ఉద్యోగ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలు రిటైర్డ్ అయిన ఉద్యోగుల కుటుంబాలు చాలా దీనాతి దిన స్థితిలో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని, గత పదిహేనేళ్లుగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని పోరాటం చేస్తే గ్రాడ్యూటి, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ పిలుపు మేరకు హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని తదుపరి కార్యాచరణ ప్రణాళిక ను ప్రకటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా బాధ్యులు రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, రాజేష్, కృష్ణ రెడ్డి, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి,కేశవ రెడ్డి, రమేష్, కవిత, మండల నాయకులు మరియు సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనపర్తిలో చదువుకున్న రోజులను ఎప్పటికీ మర్చిపోను

- చదువుకున్న పాఠశాలను కళాశాలను సందర్శించి బాల్య మిత్రులను కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది
- తనకు చదువు నేర్పిన గురువులను కలుసుకొని వారికి నమస్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- తమ స్నేహితుడు ముఖ్యమంత్రి కావడంపై ఆనందం వ్యక్తం చేసిన మిత్రులు





**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** వనపర్తిలో తాను చదువుకున్న రోజులను మరచి పోలేనని, తాను చదివిన వనపర్తి పాఠశాల, కళాశాల పూర్వ మిత్రులను కలుసుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన కు వచ్చిన సీఎం స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ మిత్రులతో అపూర్వ కలయిక కార్యక్రమానికి హాజరయ్యారు. వనపర్తి లో పాఠశాల విద్యతో పాటు ఇంటర్ వరకు చదువుకున్న రేవంత్ రెడ్డి సీఎం హోదాలో తన ఆత్మీయ మిత్రులను కలవడానికి రావడంతో ఆయనను కలిసేందుకు దాదాపు 125 మంది పాఠశాల, కళాశాల స్నేహితులు సీఎం రేవంత్ రెడ్డి కి ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తానే స్నేహితుల వద్దకు వెళ్లి అందరినీ ఎంతో ఆత్మీయంగా పలకరించారు. మొదటి టేబుల్లో కూర్చున్న మిత్రులతోపాటు చివరి టేబుల్ వరకు ఉన్న మిత్రులందరినీ కలిసి వారితో ఫోటోలు దిగారు. తమ స్నేహితుడు ముఖ్యమంత్రి హోదాలో తమను కలుసుకోవడంతో మిత్రులందరూ ఎంతో ఆనందంతో ఉప్పొంగి పోయారు. కొందరు సీఎం ను కలిసే సరికి వారి కళ్ళు ఆనంద బాష్పాలతో నిండిపోయాయి. అయితే తమ స్నేహితుడైన సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తనకు చదువు చెప్పిన గురువులను కలిసి నమస్కరించారు. తమ శిష్యుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం, సీఎం హోదాలో వచ్చి తమను కలవడంతో ఆ గురువులు సైతం రేవంత్ రెడ్డిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం తన భుజాలపై గురువుల చేతులు వేసుకుని వారిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. చివరగా సీఎం రేవంత్ రెడ్డి తన స్నేహితులతో కలిసి భోజనం చేశారు. 1983-85 ఇంటర్ బ్యాచ్ మిత్రులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## నోబుల్ స్కూల్ సిబిఎస్సి క్యాంపాస్ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండలం పరిధిలోని సంగాల గ్రామంలో నూతన నోబుల్ స్కూల్ సి బి ఎస్సి క్యాంపాస్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి స్కూల్ ప్రారంభించడం జరిగింది. శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే అనంతరం స్కూల్లో తరగతి గదులను పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే కి స్కూల్ ప్రిన్సిపాల్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రఘువర్ధన్ రెడ్డి చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 30 పడకల ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలి బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న 30 పడకల ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా ఆస్పత్రిలో అన్ని రోగాలకు మందులు అందరికీ అందుబాటులో ఉంచాలని రాత్రి వేళలో డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్క డాక్టర్ వచ్చినటువంటి పేషెంట్లకు కచ్చితంగా అందుబాటులో ఉండాలి మరియు పగటివేలలో వచ్చినటువంటి రోగులకు సరైనటువంటి చికిత్సను అందించి వారి పట్ల మంచి ప్రవర్తనతో వ్యవహరించాలి ఈ ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఉన్న మూడు మండలాలకు నిలయం కాబట్టి అన్ని సందర్భాలలో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండాలి జోగులాంబ జిల్లా తర్వాత జనాభాపరంగా ఒక లక్ష 30 వేలు ఉన్నటువంటి ఈ ఐజ పట్టణం చాలా పెద్ద పట్టణం అందుకే పెండింగ్లో ఉన్న 30 పాడకల ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలి అది పూర్తి అయింది అంటే అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారు చిన్న పిల్లల వైద్యుడు ముఖ్యంగా ఈ హాస్పటల్ కి గర్భవతులు ఎక్కువగా వస్తుంటారు కాబట్టి గైనకాలజిస్టు న్యూరాలజీ అనేక రకాలైన ప్రత్యేక డాక్టర్లు రావడం జరుగుతుంది. కాబట్టి దీనిని వెంటనే పూర్తి చేయాలి. అదేవిధంగా వంద పడకల ఆసుపత్రికి కూడా ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలిజిబిలిటీ పూర్తిగా వచ్చినది కాబట్టి గత ప్రభుత్వాలు ఇప్పుడు అప్పుడు అని గొప్పలు చెప్పుకొని కాలం గడుపుకొని వెళ్ళాయి ఇప్పుడున్న ప్రభుత్వం విద్య గాని వైద్యం గాని మరియు ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా పాలన కొనసాగిస్తున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి వీటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే ఈ ఆసుపత్రిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఇక్కడ ఇంకొక విషయం ఏమిటంటే రక్త పరీక్షలు కానీ చిన్న చిన్న టెస్టు గానీ ప్రతి పేషంట్ కి అందుబాటులో ఉంచాలి వచ్చిన పేషంట్లను దురుసుగా వ్యవహరించరాదు పేషంట్ల పట్ల మరియు ఈ హాస్పిటల్ డాక్టర్లు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండాలి హాస్పటల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి వచ్చిన రోగులకు నీటి సౌకర్యం అందుబాటులో పెట్టాలి వీటినన్నిటిని దృష్టిలో ఉంచుకొని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ ఒకరోజు దీక్ష కార్యక్రమం ద్వారా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మద్దతు తెలపడం జరిగింది ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు రాజు మాదిగ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భగత్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ వెంకటాపురం మహేష్ పులికల్ రాజశేఖర్ ఐజ రాజశేఖర్ గోపాల్ రఘు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పలు శుభాకార్యల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల పరిధిలో ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి బైరంపల్లి బిఆర్ఎస్ యువ నాయకుడు విష్ణు వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వాదించారు అనంతరం ఇటీవలే వివాహం జరిగిన వేముల గ్రామ బిఆర్ఎస్ నాయకులు నర్సింహా కుమార్తె దంపతులను,అదేవిదంగా మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ కుమార్తె దంపతులను ఆశీర్వాదించారు. అనంతరం మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దొడల వెంకటయ్య మరియు రాచలపల్లి చిన్న జంగయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లోమాజీ మండల ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు బి ఆర్ఎస్ పార్టీ మండల,గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులి

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సత్య యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా లో వివిధ మండల లో ఆదివారం పలు వివాహ వేడుకల్లో నారాయణ పేట జిల్లా బీజెపీ అధ్యక్షుడు సత్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశిర్వాధించారు అయ మండల లో యువకులు బీజెపీ కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జె.కే ఫ్యాలెస్ ఫంక్షన్ హాల్ లో చోక్కంపేట్ గ్రామం బోయ వెంకటయ్య కూతురు అక్షయ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొని మహిళా మృతి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో లారీని ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. మరికల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మరికల్ మండల కేంద్రంలో నివాసముంటున్న అనూష (40) అనే మహిళ ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు లారీని ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలయ్యాయి.అనూషను వెంటనే చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 11 గంటలకు మృతి చెందినట్లు మరికల్ ఏఎస్ఐ ఎల్లయ్య తెలిపారు.

## చిరుత పులి దాడి ఆవు దూడ మృతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి రమేష్ అనే రైతు ఆవు దూడపై చిరుత పులి దాడి చేసి ఆవుని చంపి తినడం జరిగింది .ఇంతకు ముందు ఆరు నెలల కిందట గొల్ల రాములు అనే మేకల కాపరి తన మేకలపై కూడా దాడి చేసి ఒక మేకని చంపి తిన్నదని ఆవేదన వ్యక్త పరచాడు.ఈ చిరుత పులి సంచారం వల్ల రైతులు ఆందోళన గురవుతున్నారు.రాత్రి సమయంలో వరి పొలాలకు నీరు పెట్టడానికి వెళ్ళాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుతను పట్టుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయాలని వారు కోరుతున్నారు.

# పీఆర్సీని ఐదు డిఏలు ఇచ్చి సత్వరం అమలుచేయాలి

### - ఎస్టియుటిఎస్ రాష్ట్ర కన్వీనర్ డి.గౌరీశంకర్



**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డీ.ఏ లను ఇచ్చి 2023 జులై నుంచి పెండింగ్లో ఉన్న పీఆర్సీని సత్వరమే అమలు చేయాలనీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం పిఆర్సి కమిషన్ నియమించి పట్టించుకోలేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి తక్షణ న్యాయం చేయాలని రాష్ట్ర సాంస్కృతిక మరియు సమాచార విభాగం కన్వీనర్ డి.గౌరీశంకర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు కాచిగూడ లోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయం ప్రత్యేక సమావేశానికి హాజరై రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆదేశం మేరకు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు నడుం బిగించేలా చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ద్రవ్యోల్బణం ఆధారంగా ప్రతి వస్తువుపై టాక్స్ సమర్పించుకుంటూ నిరంతరం నష్టపోతూ కుటుంబ నిర్వహణ భారాలు అధికమై, ఆర్థికపరమైన లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక పరమైన ఎలాంటి లాభాలు పొందకుండా గత మూడు సంవత్సరాల నుండి పిఆర్సి అమలు చేయకుండా చేయడం సబబు కాదని అన్నారు. మార్చి 2025 నెలలో పిఆర్సి ఇస్తామన్న రేవంత్ సర్కారు మాటను మరొక్క మారు గుర్తు చేయాల్సిన ఆవశ్యకత ఉద్యోగ ఉపాధ్యాయ నేతలకు ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబగద్వాల జిల్లాఅధ్యక్షులు యూనుస్పాష ,ప్రధాన కార్యదర్శి పులిపాటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శులు చెన్నకేశవులు,రాష్ట్ర ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు పర్వత రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్, నేతృత్వంలో సమావేశం నిర్వహించారు.

# ముందస్తుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుల అరెస్టు

### - పోలీస్ నిర్బంధాలు విధించిన ఉద్యమాలను ఆపేది లేదు

### - సిపిఐ (ఎం ఎల్) మాస్ లైవ్ జిల్లా నాయకులు సి.రాజు



**అమరచింత, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రానికి వస్తున్న నేపథ్యంలో అమరచింత మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులను అరెస్టు చేశారు. సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ నాయకులు సి. రాజు, పి డి సి యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను పోలీసులు మందస్తుగా అరెస్టు చేయడం పట్ల ఖండించారు. ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల రూపాయలను తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్మెంట్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు ఎన్ని నిబంధనలు విధించిన ప్రజా ఉద్యమాలను ఆపలేరని వారు హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పి డి సి యు నాయకులు రాజేష్ ఉన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ




**గద్వాల మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఐ.డి.ఓ.సి ఆవరణంలో దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితమై, రాష్ట్ర శాసన వ్యవస్థలో తనదైన ముద్ర వేశారన్నారు.శాసనసభ స్పీకర్గా ప్రజాస్వామ్య నియమ నిబంధనలను కాపాడటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.శ్రీపాద రావు ఆశయాలను యువత అనుసరించి, సమాజ సేవలో అంకితభావంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస రావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జితేందర్, బిసి సంక్షేమ అధికారి సరోజమ్మ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




**గద్వాల మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 90 వ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయలో అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది మాజీ స్పీకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ శ్రీపాద రావు జీవితం, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అర్ ఎస్సై లు చంద్ర కాంత్, బాల చందర్ , హెడ్ కానిస్టేబుల్ వెంకట స్వామి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు టీజివిపి వెనుకడుగు వేయదు

### - టీజీవిపీ జిల్లా కార్యదర్శి కేదార్నాథ్ యాదవ్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి పర్యటన కార్యక్రమాన్ని అడ్డుకుంటామని వనపర్తి టీజీవిపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు ఈ విధంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కార్యదర్శి కేదార్నాథ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా హాస్టల్లో సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థులకు ఇచ్చిన హామీలను భర్తీ చేయకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన ప్రభుత్వం ఏ మొహం పెట్టుకొని పర్యటిస్తున్నారని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రశ్నించిన నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది అక్రమ అరెస్టులకు టీజీవీపీ వెనకడుగు వేయదని విద్యార్థుల సమస్యలకే నిరంతరం పోరాడుతామని అన్నారు

# పుచ్చకాయ నీరే కాదు... పోషకాల గని



రోడ్డుపై అమ్ముతున్న పుచ్చకాయలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 2) : శరీరానికి కావలసినన్ని విటమిన్లు అందించడంతో పాటు పుచ్చకాయ అత్యంత సులువుగా జీర్ణమవుతుంది. పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా పుచ్చకాయలను అందరూ ఇష్టంగా తింటారు. దీనిలో మూడింట ఒక వంతు క్యాలరీలు మాత్రమే ఉండడం వల్ల శరీరం బరువు పెరిగే అవకాశం లేదు. ఒకవిధంగా పోషకాల గని ఇది. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉండడం వల్ల వేసవిలో ఇది శరీరానికి కావాల్సిన చల్లదనాన్ని ఇస్తుంది. దాహార్తి నుంచి రక్షిస్తుంది. 21 శాతం సి-విటమిన్, 18 శాతం ఏ విటమిన్, 5 శాతం పొటాషియంతో పాటు బి- 1, బి-5, బి-6 విటమిన్లు 3 శాతం దాకా ఉంటాయి. దీనిలో క్యాల్షియం నిల్వలు కూడా ఎక్కువే. పుచ్చకాయలో వ్యాధినిరోధక శక్తిని, గుండె ఆరోగ్యాన్ని, కంటి, చర్మం ఆరోగ్యాన్ని పరిరక్షించే కెరటనాయిడ్లు ఉంటాయి. శ్వాసకోశాలను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, కేన్సర్ నిరోధకంగా పనిచేసే బీటా కెరోటిన్లు కూడా అవసరమైన మోతాదులో ఉంటాయి. దీనిలోని లైకోసిన్ చెడు కొలెస్ట్రాల్ను తగ్గించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తనాళాలు గట్టి పడి బిగుసుకుపోకుండా కూడా కాపాడుతుంది. మెదడును శక్తివంతంగా మార్చడం ద్వారా మతిమరుపును కలిగించే అల్జీమర్ వ్యాధిని నిరోధిస్తుంది. ఇందులోని సిట్రులిన్ లైంగిక శక్తిని పెంచుతుంది. వృద్ధాప్యంలో వచ్చే కంటి సమస్యలను కూడా నివారిస్తుంది. దీనిలో కుర్ బిటాసిన్-ఇ శరీరంలో వాపులు రాకుండా నివారిస్తుంది. వాటర్ మిలన్ లోని సిట్రులిన్ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ నిల్వలను పెంచుతుంది. ఇది రక్తనాళాలను విశాలం చేయడం ద్వారా రక్తపోటును తగ్గిస్తుంది. ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. దీనిలో సమృద్ధిగా లభించే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో తిరుగాడే హానికారక ఫ్రీర్యాడికల్స్ ను అణచివేయడం ద్వారా ఆరోగ్యానికి



పుచ్చకాయను చూపిస్తున్న సోదరుడు

మేలు చేస్తాయి. విటమిన్- ఏ సరిపడా ఉండడం వల్ల ఇది చర్మం, కేశ సంరక్షణలో బాగా తోడ్పడుతుంది. ఎండాకాలం జుత్తుకు కావాల్సిన తేమను అందిస్తుంది. పీచుపదార్థం ఎక్కువగా ఉండడం వల్ల ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.



మేడ్చల్ మండల సీనియర్ జర్నలిస్ట్ సంగయ్య కుమారుడు రాజ శేఖర్ వివాహ వేడుకలో పాల్గొన్న మేడ్చల్ మండల ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు శివకుమార్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు గోపాల్, కిరణ్, రాజశేఖర్ లతో పాటు మాజీ మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పురం మహేష్ ముదిరాజ్, ఐలేష్లు పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయంలో ఆదివారం దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో కే లో ఇండియా సైక్లింగ్ సెంటర్ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. దుద్దిల్ల శ్రీపాద రావు (1935?1999) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్గా సేవలందించిన ప్రముఖ రాజకీయ నాయకుడు. మంథని నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, 1999లో నక్సల్స్ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. జయంతి వేడుకలను జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీపాద రావు గారి సమర్థ నాయకత్వం, ప్రజా సేవలు యువతకు ఆదర్శప్రాయం. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు.

# భావి భారత పౌరులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే...

- ఉపాధ్యాయ ఉద్యోగం బాధ్యతాయుతమైనది...
- పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



ఉపాధ్యాయురాలు రమాదేవి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 02: భావి భారత పౌరులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతా యుతమైన హోదా అని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పీర్జాదిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యస్.జీ.టీ శేషం రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పదవికి విరామం పొందిన తర్వాత కుటుంబంతో సంతోషంగా తీర్థ యాత్రలు చేయడంతో పాటు సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలు అందించి, తన సర్వీస్ లో ఎందరో పేదింటి విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు శేషం రమాదేవి గారి సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, మేడిపల్లి, ఘట్కేసర్ మండల పరిధిలోని ఉపాధ్యాయులు, మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ సోదరుని ఆధ్వర్యంలో ఘనంగా కొమరవెల్లి మల్లన్న కామరాతి కళ్యాణోత్సవం



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (మార్చి 02) :
వికారాబాద్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ సోదరుడు ఒగ్గు మాణే య్య యాదమ్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ కొమరవెల్లి మల్లన్న కామరాతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఒగ్గు లక్ష్మణ యాదవ్ ఒగ్గు శివకుమార్ యాదవ్ మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి డిసిసి కార్యదర్శి మాణయ్య పెద్ద గొల్ల మల్లయ్య యాదవ్ ఉగ్గేల్లి మాణయ్య వివిధ పార్టీల నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



# భావి భారత పౌరులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే...

- హెల్త్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి....
- మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్
- పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 02: ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. మిరాకిల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలా నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగి ప్రాథమిక స్థాయిలో వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం తీసుకోవడం వలన అనేక రోగాల భారి నుండి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సేవలు అందించి, వారి ఆరోగ్యంను విస్మరిస్తున్నారని అన్నారు. ఇలాంటి




ఉచిత హెల్త్ క్యాంప్లో పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

హెల్త్ క్యాంపులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల నర్సింహా, రమేష్, యాదగిరి మిరాకిల్ హాస్పిటల్ ప్రతినిధులు వరప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 02):
గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలో పోటిగడ్డ తండాలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి గ్రామాల సిసి రోడ్ నిర్మించింది కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, స్థానిక నాయకులు గంగ్యా నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, గోపాల్, రాజు, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్ పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం లో గల ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ నెల ప్రారంభోత్సవం సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదర, సోదరీమణులకు, రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతూ భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసం కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం సోదర సోదరీమణులకు జుబేదా ఇస్లామిక్సం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ నాయకుడు అంతటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### - మార్కెట్ సెక్రటరీ శివరాజ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దళారులను నమ్మి మోసపోవద్దని, మార్కెట్ యార్డులోనే తమ పంటను విక్రయించాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ క్వింటాల్ గరిష్ట ధర 7529, మద్యాంతర ధర 6610, కనిష్ట ధర 4001, అదేవిధంగా కందులు క్వింటాలు గరిష్ట ధర 6420, మద్యాంతర ధర 6209, కనిష్ట ధర 6209 ధర పలికింది, 234 మంది రైతులు 1655 క్వింటాల వేరుశనగ, 18 క్వింటాల కందులను మార్కెట్ యార్డులో విక్రయించారు, రైతులకు తాగునీరు, మధ్యాహ్న భోజనాన్ని మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, రైతులు పండించిన తమ పంటను నాణ్యతగా మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి .యోగేష్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈనెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమా వేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూ హం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడ తాయని తెలిపారు. చట్ట పరంగా జారీ చేసిన ఆదేశా లను ఎవరైనా ఉల్లంఘిం చినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమ తులు తీసుకోవాలని ఎస్పి సూచించారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### - సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి

**చారకొండ: మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విపలమైందని సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి అన్నారు. ఆదివారం చారకొండలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు అనేక హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను ఆములు చేయడంలో నిర్లక్షం చేస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీలను ఆరుబాటంగా ప్రచారం చేసిన ప్రభుత్వం వాటిని అసంపూర్తిగా అమలు చేశారని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని అరకొరగా చేసి చేతులు దులుపుకుందని అన్నారు. పూర్తి స్థాయిలో రైతులకు రైతు భరోసా అందించాలని పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ ఘటనపై పూర్తిగా విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, దేవేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృప తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలి

### - వనపర్తిలో రూ : 1కోటితో దేవాలయ అభివృద్ధికి భూమి పూజ సీఎం

### - ముఖ్యమంత్రికి ఘన స్వాగతం వనపర్తి ప్రజలు





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి దేవాలయానికి రాగా మంగళ వాయిద్యాలతో వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అంతకుముందు రూ. 1కోటి నిధులతో దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయంలో ముఖ్యమంత్రి కి ఆలయ అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.1 కోటితో అభివృద్ధి పనులు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఇంకా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబేదుల్లా కొత్వాల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మనువాద రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడాలి

### - కెవిపిఎస్ రాష్ట్ర సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్థిక సామాజిక అసమానతలు పెంచేలా వ్యవహరిస్తు రాజ్యాంగ హక్కులకు తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వ మనువాద విధానాలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాటం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవనంలో జరిగిన కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహబూబ్నగర్ జిల్లాలో పుట్టి పెరిగిన తాను కరువు పేదరికం ఆకలి చావులు చూసి విద్యార్థి దశనుండే వామపక్ష భావజాలం అలవర్చుకున్నానన్నారు. సమాజంలోని ఆర్థిక సామాజిక అసమాన తలకు వ్యతిరేకంగా ప్రజల తరఫున పనిచేసేవి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే అన్నారు. డివైఎఫ్ఐ,కెవిపిఎస్ సంఘాల్లో చాలా కాలం పని చేసిన అనుభవం ఉన్న తనను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నదన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితుల పై దాడులు, కుల దురహంకార హత్యలు, అత్యాచారాలు పెరిగ పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులు అణగారిన ప్రజలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ చట్టాలను హక్కులను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ నిర్వీర్య ప్రమాదాన్ని, మనువాదాన్ని అడ్డుకునేందుకు నీలి, లాలు జెండాలు సామాజిక చైతన్యంతో పోరాటం చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఈనెలలో సిపిఎం సర్వే చేయనుందని, సామాజిక సమస్యలు గుర్తించేందుకు కేవీపీఎస్ పని చేయాలన్నారు. పూలే అంబేద్కర్ మహనీయుల స్ఫూర్తితో ఏప్రిల్ నెలలో ప్రతిఘటన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక,వర్గ సామాజిక, న్యాయపోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుంది అన్నారు. కెవిపిఎస్ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కుల దురహంకార హత్యలు, దాడులు, కుల వివక్షతకు వ్యతిరేక పోరాటాలేగాక ఆధ్యాత్మిక గురువులపై జరిగుతున్న దాడులకు వ్యతిరేకంగా తమ సంఘం చేస్తున్న పోరాటాలను ప్రజలు, మేధావులు, పార్టీలు ప్రజాసంఘాలు ప్రశంసిస్తున్నాయని భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో పోరాటం చేస్తామన్నారు. సమావేశాల్లో కెవిపిఎస్ రాష్ట్ర ఆఫీసు బేరర్స్ ఎం కురుమయ్య,నందిపాటి మనోహర్,అరూరి కుమార్, సురేష్ కుమార్,కోట గోపి, రాధాకృష్ణ ,మంద సంపత్, దుర్గం దినకర్,రామ్మూర్తి, ప్రకాష్ కరత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యరాజు, వెంకట్ రాములు, పరశురాములు, కాశన్న,బాలరాజు, శంకర్,రాములు, లక్ష్మీదేవి, రాధిక, నాగరాజు పాల్గొన్నారు. సమావేశాలు ప్రారంభ సూచకంగా కేవీపీఎస్ జెండాను ఆ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు ఏం కురుమయ్య ఆవిష్కరించారు. వేదికపై ఏర్పాటుచేసిన పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూల మూలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ప్రజాతంత్ర ఉద్యమాలు, కెవిపిఎస్ అమరులకు, ఎస్ఎల్బీసీ టెన్నిల్ ప్రమాదంలో మరణించిన కార్మికులకు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు జాన్ వెస్లీని పూలమాలలు, శాలువా, రాజ్యాంగ పుస్తకం అందజేసి ఘనంగా సన్మానించారు

## జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నందికొండ నర్సింగ్ రావుకి పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికిన కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** ఆదివారం గద్వాల కోర్టు నందు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నందికొండ నర్సింగ్ రావు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కె. కుష,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టీ. లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత,అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి. ఉదయ్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జి మిధున్ తేజ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757